

ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

## స్టేట్ విజన్

STATE VISION

గురువారం 22-10-2026 పేజీలు : 16

## పోలీసు అమరుల త్యాగాలు వెలకట్టలేనివి



- సంస్మరణ దినోత్సవంలో కలెక్టర్, సీ.పీ
- అమరుల కుటుంబాలకు అండగా నిలుస్తాం
- కారుణ్య నియామకాల ప్రక్రియ వేగవంతానికి కృషి
- విధి నిర్వహణలో అసువులు బాసిన అమరులకు ఘన నివాళులు

7 పేజీలో...

## యాసిడ్ తాగి యువకుడు మృతి



10 పేజీలో...

# 'విజయానికి ప్రతీకగా విజయదశమి'

### – మంత్రి వివేక్ వెంకటస్వామి




మందమర్రి, అక్టోబర్ 21 (విజన్ ఆంధ్ర) : విజయానికి ప్రతీకగా విజయదశమి పండుగ నిలుస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. మంగళవారం మందమర్రిలో జరిగిన దసరా ఉత్సవాలలో మంత్రి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు. స్థానిక సింగరేణి మైదానంలో నిర్వహించిన రాక్షస సంహార కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే రామకృష్ణాపూర్ పట్టణంలోని సి.హెచ్.పిలో నిర్వహించిన దసరా ఉత్సవాలలో ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ పాల్గొని షమీ పూజ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ,అధికారులు,పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## దసరా వేడుకల్లో ఇదేం సంస్కృతి..!

- •రికార్డింగ్ డ్యాన్సుల నిర్వహణపై బీఆర్ఎస్ అభ్యంతరం.
- • ఉత్సవాల పేరుతో వసూళ్లు చేశారని ఆరోపణలు..?
- • లెక్కలు వెల్లడించాలని శ్రీపతి బాపు డిమాండ్..!

6 పేజీలో...

# బైక్ అదుపుతప్పి యువకుడు మృతి

చిలిపిచేడ్ అక్టోబర్ 21 విజన్ ఆంధ్ర: చిలిపిచేడ్ మండల పరిధిలోని గుజిరి తాండ గ్రామపంచాయతీ సమీపంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గౌతాపూర్ దగ్గర మంగళవారం నాడు రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందినట్లు చిలిపిచేడ్ ఎస్సై నరసింహులు తెలిపారు. వివరాల్లోకి వెళితే..... హత్నూర మండలం పీర్ల తాండ (దేవునిగుట్ట తండా) గ్రామానికి చెందిన యువకులు రాహుల్(22), ధనరాజ్ ఇద్దరు కలిసి బైక్ పై చిలిపిచేడ్ మండలంలోని గౌతాపూర్ గ్రామానికి వెళుతుండగా సుమారు రాత్రి 10:30 గంటల సమయంలో గౌతాపూర్ హై స్కూల్ దగ్గర అతివేగంతో బైక్ నడుపుతుండగా అదుపుతప్పి చెట్టును ఢీ కొట్టి రాహుల్ అక్కడికక్కడే మృతి చెందాడు, ధనరాజ్ తీవ్రగాయాలతో జోగిపేట ఆసుపత్రికి తరలించి అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం మల్లారెడ్డి హాస్పిటల్ కు తరలించినట్లు తెలిపారు. రాహుల్ భౌతికకాయనికి జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రి నందు పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించామని మృతుడి తండ్రి లక్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లుగా వెల్లడించారు.



## మన్నె కులం రాష్ట్ర కమిటీ సమావేశం

### – ఎంబీబీఎస్ సీటు సాధించిన మాసుల సహస్రకు ఘన సన్మానం



8 పేజీలో...



## కోట బుజ్జి పై కాషాయం జెండా ఎగురవే సిన ఆలయ ధర్మకర్త కిషన్ రావు దేశ్ముఖ్

చేగుంట అక్టోబర్ 21 విజన్ ఆంధ్ర : మెదక్ జిల్లా చేగుంట మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామంలో పురాతన బురుజుపై కాషాయం జండా ఎగరవేసిన శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ ధర్మకర్త కిషన్ రావు దేశముఖ్ మరియు గ్రామ సర్పంచ్ పాలక వర్గ సభ్యులు జెండాను ఎగరవేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి సంవత్సరం దసరా పండుగ రోజున బురుజుపై కాషాయం జండా ఎగరవేయడం ఆనవాయితీగా వస్తుండు రావడంతో రాబోయే రోజుల్లో కూడా దసరా రోజు ఎగరవేస్తామని తెలిపారు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు గ్రామ ప్రజలకు మంచి పంటలు వండి ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని కోరుతున్నామని తెలిపారు ఈ కార్య క్రమంలో ఆలయ ధర్మకర్త శ్రీ శ్రీ కిషన్ రావు దేశ్ముఖ్, గ్రామ సర్పంచ్ జ్యోతి రామ్ రెడ్డి, మాజీ సర్పంచి రాములు, కొమ్ము ఎల్లం, మరియు వాడు సభ్యులు రాజు ఉప సర్పంచ్ శ్రీనివాస్ ఎల్లం నాగరాజు నవీన్ గ్రామ ప్రజలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# అమరులైన పోలీసులు అనునిత్యం ప్రజలలో చిరస్మరణీయంగా ఉంటారు

### - హుస్నాబాద్ ఎస్సై లక్ష్మారెడ్డి

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 21 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లోని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ అమరవీరుల సంస్కరణ దినం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అమరవీరులను అనునిత్యం స్మరించుకుంటూ నిరంతరం ప్రజలలో చిరస్మరనియంగా ఉండడానికి పోలీసులు అమరవీరుల సంస్కరణ దినం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వరుంగులు రాజకీయం నాయుకులు మాట్లాడుతూ 1992లో ఈ ప్రాంతంలో ఎస్సైగా విధులు నిర్వహించిన జాన్ విల్సన్ పేదలకు అందించి ప్రజల గుండల్లో నిలిచి పోయారని వారి సేవలను గుర్తు చేసుకున్నారు. జాన్ విల్సన్ చారిటబుల్ ట్రస్ట్



నిర్వాహకులు ఎల్లయ్య ఆధ్వర్యంలో వృద్ధులకు, అనాదలకు సేవలు కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ దండి లక్ష్మి, మాజీ ఎంపీపీ ఆకుల వెంకన్న మాజీ జెడ్పిటిసి మాలోతు బీరు నాయక్ కౌన్సిలర్లు గాదెపాక రవీందర్ వైద్యం కిరణ్ బొలిశెట్టి రాజు నాయకులు బత్తుల రవీందర్, సావుల రాజమౌళి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 23 న మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనం

### - కులస్తులకు ఆహ్వానం పలికిన మాజీ మేయర్, జిల్లా అధ్యక్షుడు ధర్మపురి సంజయ్

నిజామాబాద్ అక్టోబర్21:( విజన్ ఆంధ్ర) : ఈ నెల 23వ తేదీన మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు మాజీ మేయర్, మున్నూరు కాపు జిల్లా అధ్యక్షుడు ధర్మపురి సంజయ్ వెల్లడించారు. బుధవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దసరా పండుగను పురస్కరించుకొని మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనాన్ని ప్రగతి నగర్ లోని జిల్లా మున్నూరు కాపు సంఘంలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు అతిథులేనని ఈ సందర్భంగా ఉద్ఘాటించారు. జిల్లాలోని ప్రతి ఒక్కరికి పత్రికా ముఖంగా ఆహ్వానం పలుకుతున్నట్లు పేర్కొన్నారు. ఈ వేడుకలో ప్రతి ఒక్క మున్నూరు కాపు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.



# పోలీస్ అమరవీరుల త్యాగం చిరస్మరణీయం

### నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్

నిర్మల్, అక్టోబర్ 21: విజన్ ఆంధ్ర : పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని, వారి సేవలు పోలీస్ శాఖకు ఆదర్శప్రాయమని నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా బుధవారం నిర్మల్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలోని అమరవీరుల స్మారక స్థూపం వద్ద ఎస్పీ జ్యోతి ప్రజ్వలన చేసి, పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రెండు నిమిషాల పాటు మౌనం పాటించి అమరులైన పోలీసుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, దేశ సరిహద్దుల్లో సైనికులు దేశాన్ని రక్షిస్తుంటే, రాష్ట్రంలో అంతర్గత భద్రతను కాపాడుతూ ప్రజలకు రక్షణ, భరోసా కల్పించడంలో పోలీసులు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణ కోసం పోలీసులు నిరంతరం విధులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసుల త్యాగాలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. 1959 అక్టోబర్ 21న లడఖ్ సరిహద్దులో చైనా సైనికులతో పోరాడుతూ ప్రాణాలర్పించిన సీఆర్పీఎఫ్ జవాన్ల త్యాగాలకు గుర్తుగా ప్రతి సంవత్సరం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని వివరించారు.

అనంతరం అమరవీరుల కుటుంబ సభ్యులతో ఎస్పీ మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు జ్ఞాపికలను అందజేశారు. ఈ ఏడాది విధి నిర్వహణలో అమరులైన పోలీసుల పేర్లతో కూడిన రోల్ ఆఫ్ హానర్‌ను అదనపు ఎస్పీ ఉపేందర్ రెడ్డి చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఉపేందర్ రెడ్డి, భైంసా ఏఎస్పీ సాయి కిరణ్, ఐపీఎస్, నిర్మల్ డీఎస్పీ పి. శ్రీనివాస్, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# అలై బలైతో ఐకమత్యాన్ని చాటిన గుట్టుపు మచ్చేందర్

## - నియోజకవర్గ ప్రజలతో కలిసి విజయదశమి వేడుకల్లో పాల్గొన్న జీఎంఆర్



నారాయణఖేడ్ అక్టోబర్ 21 (విజన్ ఆంధ్ర ): తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే అలై బలై వేడుకల్లో నారాయణఖేడ్ నియోజకవర్గంలోని వివిధ గ్రామాల ప్రజలతో కలిసి జీఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ నాయకుడు గుట్టుపు మచ్చేందర్ పాల్గొన్నారు. విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రజలతో పండుగ ఆనందాన్ని పంచుకుంటూ, అందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన అలై బలై కార్యక్రమం ప్రజల మధ్య ఆప్యాయత, సోదరభావం, ఐకమత్యాన్ని చాటిచెప్పింది. నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి ప్రజలు పాల్గొనడంతో వేడుకలు సందడిగా సాగాయి. గుట్టుపు మచ్చేందర్ ప్రజలతో మమేకమై వారిని ఆప్యాయంగా పలకరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విజయదశమి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త ఆశలు, సంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, నారాయణఖేడ్ నియోజకవర్గ ప్రజలందరూ ప్రేమాభిమానాలతో, ఐకమత్యంతో ముందుకు సాగాలని కోరుకున్నారు.

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ ఇలాంటి వేడుకలను ఐకమత్యంతో జరుపుకోవడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరికీ మరోసారి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు.



## భక్తి శ్రద్ధలతో దుర్గాదేవి శోభాయాత్ర

రామకృష్ణాపూర్, అక్టోబర్ 21 (విజన్ ఆంధ్ర) : పట్టణంలో వివిధ మండపాలలో ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారికి తొమ్మిది రోజులు ప్రత్యేక పూజలు భక్తి శ్రద్ధలతో జరిపారు. నవరాత్రులు పూర్తి చేసుకొని పవిత్ర గంగా నది నిమజ్జనానికి బుధవారం బయలు దేరారు. అమ్మవారి శోభాయాత్ర ఊరేగింపు పట్టణంలో కన్నుల పండువగా సాగింది. మాతలు మంగళ హారతులతో తల్లికి వీడ్కోలు పలికారు. స్థానిక సూపర్ బజార్ చౌరస్తాలో అఖిలపక్షం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి ఉద్వాసన పూజలో నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిర్వహించిన అమ్మవారి శోభా యాత్రలో పల్లె రాజు,మిట్టపల్లి శ్రీనివాస్,వనం సత్యనారాయణ, పోషం, గోపురాజం,రాజేందర్,రమేష్,దినేష్, భాస్కర్ పాల్గొన్నారు.

## సాదుల నగర్ గ్రామంలో దేవి నవరాత్రులు ఉత్సవాల్లో పాల్గొన్న సదుల నగర్ సర్పంచ్ లక్ష్మి కృష్ణ భవాని భక్తులు గ్రామస్తులు గ్రామ ప్రజలు




విజన్ ఆంధ్ర హత్నూర : సాదుల నగర్ గ్రామంలో బుధవారం నాడు దుర్గాభవాని మాత ఉత్సవాలకు భక్తులు గ్రామ ప్రజలు అమ్మవారి భక్తులు పెద్ద ఎత్తున వచ్చి భవాని మాతను దర్శించుకున్నారు ఈ సందర్భంగా సాదుల నగర్ సర్పంచ్ లక్ష్మి కృష్ణ మాట్లాడుతూ భవాని మాత అమ్మవారు గ్రామ ప్రజలను సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉంచాలని భవాని మాతను వేడుకున్నారు భవాని మాతఅమ్మవారు నేటికీ 11 రోజు కావడంతో అమ్మవారి శివసత్తులు ఆటపాటలతో అమ్మవారి భవాని మాత భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఆటపాటలతో శివసతులతో చిందులేస్తూ అమ్మవారిని ఊరేగింపు చేశారు అనంతరం అమ్మవారిని నిమజ్జనం చేశారు కార్యక్రమంలో భవాని భక్తులు గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## ఘనంగా విజయదశమి వేడుకలు



అక్టోబర్ 20, విజన్ ఆంధ్ర ప్రతినిధి: భిక్కనూరు మండలంలోని కాచాపూర్ గ్రామంలో విజయదశమి వేడుకలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా గ్రామంలో చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కట్ట మైసమ్మ ఆలయానికి వెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు. ఆ తర్వాత వీరేశ్వర స్వామి ఆలయం వద్ద కనకదుర్గమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పాలమాకుల జ్యోతి, మాజీ ఎంపీపీ సుదర్శన్, జనగామ రవీందర్ గౌడ్, మల్లారెడ్డి, మోహన్ రెడ్డి, సుధాకర్, శ్రీశైలం, బాపురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అమరుల త్యాగాలు చిరస్మరణీయం.. ప్రజా రక్షణే లక్ష్యం!



## - పోలీస్ అమరవీరుల సేవలు మరువలేనివి..

## - అమరుల స్ఫూర్తితో పనిచేయాలి: ఎస్పీ డా. శబరీష్

విజన్ ఆంధ్ర రిపోర్టర్ మహబూబాబాద్ జిల్లా అక్టోబర్ 21 : విధి నిర్వహణలో ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల సేవలు, త్యాగాలు చిరస్మరణీయమని జిల్లా ఎస్పీ డా. శబరీష్ అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా బుధవారం మహబూబాబాద్ జిల్లా పోలీసు కార్యాలయంలోని అమరవీరుల స్తూపం వద్ద జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్‌తో కలిసి అమర పోలీసులకు పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. 1959 అక్టోబర్ 21న లడఖ్‌లోని హాట్ స్ప్రింగ్స్ వద్ద దేశ రక్షణ విధుల్లో ప్రాణాలు కోల్పోయిన పది మంది పోలీసుల త్యాగాలకు గుర్తుగా ఏటా అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. దేశ అంతర్గత భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణలో పోలీసులు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అమరుల త్యాగాలు ప్రతి పోలీసు అధికారికి స్ఫూర్తిదాయకమన్నారు.

2025 సెప్టెంబర్ 1 నుంచి 2026 ఆగస్టు 31 వరకు దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో వీరమరణం పొందిన 154 మంది పోలీసు సిబ్బంది త్యాగాలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని ఎస్పీ అన్నారు. వీరిలో తెలంగాణకు చెందిన నలుగురు పోలీసు సిబ్బంది ఉన్నారని తెలిపారు. గతంలో రాష్ట్రంలో నక్సలిజం ప్రభావం తీవ్రంగా ఉన్న సమయంలో ప్రజల రక్షణ కోసం అనేక మంది పోలీసులు ప్రాణత్యాగం చేశారని గుర్తుచేశారు. అమరవీరుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం నుంచి అక్టోబర్ 31న నిర్వహించే సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి, జాతీయ ఐక్యత దినోత్సవం వరకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు చేరువయ్యేలా పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఎస్పీ వెల్లడించారు. పోలీస్--ప్రజల మధ్య పరస్పర నమ్మకాన్ని పెంపొందించి, ప్రజల్లో భద్రతాభావాన్ని బలోపేతం చేయడమే లక్ష్యమన్నారు.

అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది క్రమశిక్షణ, అంకితభావంతో విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఎస్పీ పిలుపునిచ్చారు.

# మోస్రాలో దుర్గామాత, అష్టలక్ష్మి విగ్రహాల శోభాయాత్ర......



## – శోభయాత్ర గ్రామస్తులు

మోస్రా, అక్టోబరు 21: మండలకేంద్రంలో దుర్గామాత నవరాత్రి ఉత్స వాల్లో భాగంగా మోస్రాలో దుర్గా భవాని యువజన సంఘం ఆధ్వర్యంలో దుర్గామాత, అష్టలక్ష్మి రూపాల విగ్రహాలను ఒకే చోట వేరు వేరు మండపాల్లో ప్రతిష్ఠించారు. బుధవారం ఒక్కో ట్రాక్టర్లో ఒక్కో మాతను పెట్టి పూలతో రథాన్ని

అలంకరించి గ్రామంలోని ప్రధాన వీధుల గుండా శోభాయాత్ర నిర్వహించారు. దుర్గా భవాని యువజన సంఘం సభ్యులు, మహిళలు, యువతీ, యువకులు ఆటపా టలు, డీజే, దాండియా పాటలతో నృత్యం చేస్తూ ఊరేగింపుగా సందడి చేశారు. యు వజన సంఘ సభ్యులు భక్తులకు మజ్జిగ,

మంచినీళ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఉమ్మడి వర్ని మండల ఎస్ఐ వంశీ కృష్ణ , సీఐ ఆధ్వర్యంలో బందోబస్త్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తకాపు రాజారెడ్డి, నూలు శివ గ్రామ సర్పంచ్ (శ్రీకాంత్ రెడ్డి )భూపాల్ రెడ్డి, దుర్గా భవాని యువజ సంఘం సభ్యులు,గ్రామాకమిటి సభ్యులు,గ్రామస్థులు పెద్దస ఖ్యలో పాల్గొన్నారు.

# కుకునూరుపల్లిలో ఘనంగా దుర్గామాత శోభాయాత్ర

కుకునూరుపల్లి, అక్టోబర్ 21,విజన్ ఆంధ్ర : సిద్దిపేట జిల్లా కుకునూరుపల్లి మండల కేంద్రంలోని పెద్దమ్మ తల్లి ఆలయంలో బుధవారం దుర్గామాత శోభాయాత్రను భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించిన అనంతరం శోభాయాత్రను ప్రారంభించారు. దుర్గామాత శోభాయాత్ర గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరంతా ఉత్సాహంగా సాగింది. గ్రామస్థులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ఘన స్వాగతం పలికారు. అమ్మవారి నామస్మరణలు, భక్తి గీతాలతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలంతా ఐకమత్యంతో శోభాయాత్రలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఇండ్ల కనకయ్య, ఉపాధ్యక్షులు ఈగ



ప్రశాంత్, క్యాషియర్ అన్నమైన బాలనర్సయ్య, కొంతం కర్ణాకర్, రాయారపు శ్రీనివాస్, కొంతం రవీందర్, ఇండ్ల శ్రీశైలం, కొంతం నాగరాజు, ప్రధాన అర్చకులు శివగోవింద శర్మ, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ధమ్మచక్ర పరివర్తన దినోత్సవం వేడుకలు

ముధోల్:21అక్టోబర్:విజన్ ఆంధ్ర : మండల కేంద్రమైన ముధోల్ తో పాటు వివిధ గ్రామాల్లో ధర్మచక్ర పరివర్తన దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బౌద్ధ విహారాలు- కమ్యూనిటీ హాళ్ల ముందర పంచశీల జెండాను ఆవిష్కరించి గౌతమ బుద్ధుడు, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు దీప ధూప పూజలు చేశారు. 1956 అక్టోబర్ 14న నాగపూర్ లోని దీక్ష భూమిలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఐదు లక్షల అనుయాయులతో కలిసి బౌద్ధ మతాన్ని స్వీకరించారు. దీన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం ధమ్మ చక్ర పరివర్తన దినోత్సవాన్ని జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన వాహనాలపై గౌతమ బుద్ధుడు, అంబేద్కర్ చిత్రపటాలను ప్రతిష్టించి ప్రధాన వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. యువకులు, చిన్నారులు నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. శోభాయాత్రను తిలకించడానికి చుట్టుపక్కల గ్రామాలకు చెందిన బౌద్ధ ఉపాసకులు, దళితులు అధిక



సంఖ్యలో తరలివచ్చారు. అదేవిధంగా గ్రామాల్లో సైతం ధమ్మ చక్ర పరివర్తన దినోత్సవాన్ని పురస్కరించుకొని రాజ్యాంగ నిర్మాత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రపంచానికి శాంతి అహింసాయుత మార్గాన్ని చూపినబుద్ధనిబోధనలు అనుసరణీయమన్నారు. ముధోల్ సీఐ రవీందర్ నాయక్, ఎస్సై బిట్ల పెర్సిస్ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులచే గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

# కేసులు పెట్టి వదిలేయడమేనా? పూర్తిస్థాయిలో పరిష్కారం ఎప్పుడు?

## కరీంనగర్ రోడ్డులో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట ఎప్పుడు?

## విద్యాసంస్థల పరిసరాల్లో నిరంతర నిఘా అవసరం

## మార్నింగ్ వాకర్స్, కాలనీవాసులు, విద్యార్థుల తల్లిదండ్రుల ఆందోళన

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ప్రత్యేక కథనం అక్టోబర్ 21 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణం దినదినం అభివృద్ధి చెందుతున్న హుస్నాబాద్ పట్టణంలో కరీంనగర్ రోడ్డుపై అసాంఘిక కార్యకలాపాలపై స్థానికుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.ఈ కాలనీ వాసులు గతంలో స్థానిక ఏసిపికి ప్రజావాణిలో రోడ్డుపై ఉన్న ఇండ్లలో ఆ సాంఘిక కార్యక్రమాలు వ్యభిచారం నిర్వహిస్తున్నారని దీంతో తమ కాలనీలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పలుమార్లు ఫిర్యాదులు చేశారు. దింతో పోలీసులు కేసులు నమోదవుతున్నప్పటికీ సమస్య పూర్తిస్థాయిలో పరిష్కారం కావడం లేదని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు.ఈ సందర్బంగా కాలనీ వాసులు మాట్లాడుతూ నామమాత్రంగా కేసులు నమోదు చేసి మరుసటి రోజు పరిస్థితిని యథాతథంగా వదిలేయకుండా, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.కరీంనగర్ రోడ్డులో ఉదయం మార్నింగ్ వాకింగ్కు వెళ్లే వృద్ధులు,మహిళలు, యువత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు చెబుతున్నారు. రాత్రి వేళల్లో కూడా కుటుంబాలతో బయటకు వెళ్లేందుకు భయపడే పరిస్థితి ఏర్పడుతోందని కొందరు కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**విద్యార్థుల రాకపోకల ఈ మార్గంలోనే**

ఈ ప్రాంతానికి సమీపంలో మోడల్ స్కూల్, సెయింట్ జోసెఫ్ స్కూల్, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాసంస్థ తదితర విద్యాసంస్థలకు



విద్యార్థులు ప్రతిరోజూ రాకపోకలు సాగిస్తున్నారు. ఉదయం పాఠశాలలకు వెళ్లే సమయంలో,సాయంత్రం తిరిగి వచ్చే సమయంలో తల్లిదండ్రులు తమ పిల్లల భద్రతపై ఆందోళన చెందుతున్నారని చెబుతున్నారు.విద్యాసంస్థలు, హాస్టళ్లు, నివాస ప్రాంతాల సమీపంలో ప్రజలకు ఇబ్బంది కలిగించే కార్యకలాపాలను పూర్తిగా నియంత్రించేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

**‘ఒక రోజు చర్యలు.. ఆ తర్వాత మళ్లీ అదే పరిస్థితి’**

స్థానికుల ప్రధాన ఆవేదన ఏమిటంటే.. ఒక రోజు పోలీసులు చర్యలు తీసుకోవడం, కేసులు నమోదు చేయడం.. ఆ తర్వాత పర్యవేక్షణ తగ్గిపోవడంతో మళ్లీ పరిస్థితి పునరావృతం కావడం అని వారు పేర్కొంటున్నారు. సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం నిరంతర నిఘా, పెట్రోలింగ్ అవసరమని కోరుతున్నారు.సీసీ కెమెరాలు.. నిరంతర పెట్రోలింగ్ ఏర్పాటు చేయాలి.కరీంనగర్ రోడ్డులో సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. అవసరమైన ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, రాత్రి వేళల్లో పోలీసు పెట్రోలింగ్ పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. విద్యార్థులు, మహిళలు, వృద్ధులు స్వేచ్ఛగా రాకపోకలు సాగించేలా భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.ప్లాట్ల యజమానుల్లోనూ ఆందోళన సెయింట్ జోసెఫ్ స్కూల్ పరిసరాల్లో పేద, మధ్యతరగతి కుటుంబాలు కష్టపడి కొనుగోలు చేసిన వందలాది ప్లాట్లు ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు. పరిసరాల్లో ప్రతికూల వాతావరణం కొనసాగితే అక్కడ ఇళ్ల నిర్మాణానికి ప్రజలు ముందుకు రాకపోవచ్చని, ఫలితంగా ప్లాట్ల విలువపై కూడా ప్రభావం పడే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అభివృద్ధి చెందుతున్న హుస్నాబాద్ పట్టణ ప్రతిష్ఠకు భంగం కలగకుండా అధికారులు సమగ్ర చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

“కేసులు నమోదు చేయడం మాత్రమే కాదు.. సమస్య మళ్లీ తలెత్తకుండా నిరంతర నిఘా, కఠిన పర్యవేక్షణ అవసరం” అని కాలనీవాసులు, మార్నింగ్ వాకర్స్, విద్యార్థుల తల్లిదండ్రులు స్పష్టం చేస్తున్నారు.ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇచ్చి కరీంనగర్ రోడ్డుపై అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా నియంత్రించేందుకు పోలీసు, మున్సిపల్, రెవెన్యూ అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్ గారికి

# దసరా శుభాకాంక్షలు



బైంసా :అక్టోబర్ 21:విజన్ ఆంధ్ర : ముధోల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే శ్రీ నారాయణరావు పటేల్ గారిని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిసి విజయదశమి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నారాయణరావు పటేల్ గారికి జమ్మి ఆకులు అందజేసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి, సమృద్ధిని నింపాలని ఆకాంక్షించారు. ప్రజాసేవలో మరింత ముందుకు సాగుతూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా కృషి చేయాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముధోల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్ గారికి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# పోలీస్ అమరవీరులకు నివాళులు

మందమర్రి, అక్టోబర్ 21 (విజన్ ఆంధ్ర) : విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరులకు మందమర్రి సర్కిల్ పరిధి పోలీసులు బుధవారం నివాళులర్పించారు. మందమర్రి పోలీస్ స్టేషన్ సమీపంలోని అమరవీరుల స్థూపం వద్ద నిర్వహించిన పోలీస్ సంస్కరణ దినోత్సవం (ఫ్లాగ్ డే) కార్యక్రమంలో మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ పర్ష రమేష్,పట్టణ ఎస్సై నరేష్,కాసిపేట ఎస్సై ఆంజనేయులు,దేవాపూర్ ఎస్సై గంగారాం, రామకృష్ణాపూర్ ఎస్సై శ్రీధర్,సిబ్బంది పాల్గొన్నారు.



# మాజీ మంత్రి హరీశ్‌రావు, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డికి దసరా శుభాకాంక్షలు తెలిపిన బోడుప్పల్ బీఆర్ఎస్ నాయకులు





బోడుప్పల్,అక్టోబర్ 21(విజన్ ఆంధ్ర ప్రతినిధి) : తెలంగాణ రాష్ట్ర మాజీ ఆర్థిక శాఖ మంత్రి,ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావును, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డిని బోడుప్పల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు,మాజీ జెడ్పీటీసీ మంద సంజీవరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీశ్‌రావు,ఎమ్మెల్యే మల్లారెడ్డికి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. దసరా పండుగ ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి సౌభాగ్యాలు నింపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ బీఆర్ఎస్ నాయకులు జి.కుమార్, శ్రీనివాస్‌రెడ్డి,సంతోష్‌రెడ్డి,అలీమ్ ఎండీ తదితరులు పాల్గొన్నారు.

# సర్వే సత్యనారాయణకు దసరా శుభాకాంక్షలు తెలిపిన రాపోలు రాములు

బోడుప్పల్,అక్టోబర్ 21(విజన్ ఆంధ్ర ప్రతినిధి) : మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్యనారాయణను ఫెడరేషన్ చైర్మన్ రాపోలు రాములు ఆధ్వర్యంలో నాయకులు విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆయనకు దసరా శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా దసరా పండుగ ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి సౌభాగ్యాలు నింపాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శివారెడ్డి,ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి,మాజీ కార్పోరేటర్ చీరాల నర్సింహ్మా,దానగళ్ల యాదగిరి,రామకృష్ణారెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.



# విద్యా, వైద్యతో పాటు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

## - ఎల్లమ్మ చెరువు వద్ద రాంలీలా రావణ దహన కార్యక్రమం

## - ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 21 : రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు విజయదశమి పండుగను అంగరంగ వైభవంగా జరుపుకుంటున్నారని రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి, హుస్నాబాద్ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ అన్నారు. విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు వద్ద నిర్వహించిన రాంలీలా కార్యక్రమంలో పాల్గొని రావణ దహనం కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, వారి ఆశీస్సులు, సహకారంతో హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను పరిష్కరిస్తూ,ఈ ప్రాంత ప్రజలకు మరింత గౌరవం తీసుకువచ్చే విధంగా పనిచేయడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. నియోజకవర్గంలో విద్యారంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నామని మంత్రి తెలిపారు. శాతవాహన యూనివర్సిటీల ఇంటిగ్రేటెడ్ విద్యాసంస్థలు, తెలంగాణ పబ్లిక్ స్కూల్, ప్రభుత్వ పాఠశాలల ద్వారా విద్యావకాశాలను విస్తరించి, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యమని పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించి, భవిష్యత్తులో వివిధ రంగాల్లో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడానికి హుస్నాబాద్ ప్రాంతంలో వైద్య మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి తెలిపారు. 250 పడకల ఆసుపత్రి, పీజీ వైద్య కళాశాల వంటి సదుపాయాల అభివృద్ధితో ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని రహదారులు, ఇతర మౌలిక వసతులను అభివృద్ధి చేస్తూ ప్రజలకు మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని మంత్రి తెలిపారు. హుస్నాబాద్ ప్రజలకు ప్రత్యేక గుర్తింపుగా నిలుస్తున్న ఎల్లమ్మ చెరువును మరింత సుందరీకరించి,అర్బన్ ఫారెస్ట్ పార్క్ అవసరమైన అభివృద్ధి పనులు పూర్తి చేసి, ఆకర్షణీయమైన పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దండి లక్ష్మి, వైస్ చైర్‌పర్సన్ చిత్తారి పద్మ, కౌన్సిలర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, నిర్వాహకులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



## తోటకూర వజ్రేష్ యాదవ్, తోటకూర అజయ్ యాదవ్‌లకు దసరా శుభాకాంక్షలు తెలిపిన పీర్జాదిగూడ నాయకులు

బోడుప్పల్,అక్టొబర్ 21(విజన్ ఆంధ్ర ప్రతినిధి ) : మేడ్చల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు,మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్‌లను పీర్జాదిగూడకు చెందిన కాంగ్రెస్ నాయకులు విజయదశమి పర్వదినం ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు,శాంతి సౌభాగ్యాలు నింపాలని ఆకాంక్షించారు. పండుగను పురస్కరించుకుని నాయకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆత్మీయంగా కలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు జలేందర్ రెడ్డి,నాయకులు ఈశ్వర్ రెడ్డి, పీర్జాదిగూడ డివిజన్ ఆదధ్యక్షుడు బండి శ్రీరాములు,సాయి ఐశ్వర్య ఆధ్యక్షుడు జంగారెడ్డి,ముత్యం రెడ్డి పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఉమ్రి బొజ్జిగూడ గ్రామానికి ఆణిముత్యం

- కుంరం మౌనిక కు ఎంబీబీస్ సిట్ రావడంతో సమాజానికి గౌర్వకారణం
- ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు పెందోర్ సంతోష్

నార్నూర్, అక్టోబర్ 21(విజన్ ఆంధ్ర )మండలంలోని ఉమ్రి బొజ్జి గూడ గ్రామంలో అనిముత్యం.కుంరం మౌనిక కు ఎం బిబిఎస్ సిట్ రావడంతో గురువారం ఆదిలాబాద్ జిల్లా ఆదివాసీ విద్యార్థి సంఘం నాయకులు కుంరం మౌనిక కుటుంబానికి ఘన సన్మానించారు.ఈ సందర్భంగా ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు పెందోర్ సంతోష్ మాట్లాడుతు ఆదివాసీ సమాజంలో ఎంబీబీస్ కుంర కమల నారాయణ్ కూతురు సిట్ సాధించడం యావత్ ఆదివాసీ సమాజానికి గర్వకారణం అని అన్నారు.ఆదివాసీ సమాజంలో ఇప్పుడిప్పుడు చదువులోకి ఆదివాసీ యువత యువతలు ముందుకు వస్తున్నారని ఇలాగే ప్రతి ఒకరు విద్యార్థినీనులు విద్యార్థులు చాదువు పై శ్రద పెట్టి ఉన్నత చదువులు చదవాలని కోరారు.ఆదివాసీ సమాజంలో విద్యకు ప్రాధాన్యత పెరుగుతున్న నేపథ్యంలో మౌనిక సాధిందించిన ఈ విజయం ఆదివాసీ విద్యార్థులకు స్ఫూర్తి దయకం అని సంఘ నాయకులు పేర్కొన్నారు.కష్ట పడి చదివి వైద్య విద్యలో సిట్ సాధించడం అభినందనియమని,ఆమెను ఆదర్శంగా తీసుకొని మరింత మంది ఆదివాసీ విద్యార్థులు ఉన్నత విద్యలో రాణించాలని జిల్లా నాయకులు ఉమ్మడి నార్నూర్ గాదిగూడ నాయకులు గ్రామ



పటేల్ లు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో
ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా
ప్రధానకార్యదర్శి పెందోర్ దీపక్,
జిల్లా గౌరవ అధ్యక్షులు సోయం మనిక్ రావ్,నార్నూర్ మండలం అధ్యక్షులు రైసిడం హరీష్, ఆదివాసీ విద్యార్థి సంఘం గౌరవ అధ్యక్షులు పెందోర్ క్రిష్ణ,
ఏవిఎస్ పి మండల అధ్యక్షులు కొట్నాక శ్యామ్ రావ్,సంఘం గాదిగూడ మండల అధ్యక్షులు మరప గంగారాం,ఉపా అధ్యక్షులు కుంరం సత్యపాల్,ప్రధాన కార్యదర్శి కోవా మహేష్,పర్చాకి హరిదాస్, చాహకటి మోహన్,గ్రామ పటేల్ బుజ్జీన్గారావు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దసరా వేడుకల్లో ఇదేం సంస్కృతి..!



- రికార్డింగ్ డ్యాన్సుల నిర్వహణపై బీఆర్ఎస్ అభ్యంతరం.
- ఉత్సవాల పేరుతో వసూళ్లు చేశారని ఆరోపణలు..?
- లెక్కలు వెల్లడించాలని శ్రీపతి బాపు డిమాండ్..!

మహాదేవపూర్: అక్టోబర్ 21 (విజన్ ఆంధ్ర ) : తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలవాల్సిన దసరా వేడుకల్లో రికార్డింగ్ డ్యాన్సులకు ప్రాధాన్యం ఇవ్వడంపై బీఆర్ఎస్ నాయకులు అభ్యంతరం వ్యక్తం చేశారు. పండుగ నిర్వహణలో సంప్రదాయాలకు ప్రాధాన్యం ఇవ్వకుండా వ్యవహరించారని, ఉత్సవాల పేరుతో కూలీల ఉపాధికి ఆటంకం కలిగించి వసూళ్లు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయని బీఆర్ఎస్ మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు విమర్శించారు. బుధవారం మహాదేవపూర్ మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దసరా ఉత్సవాల నిర్వహణ తీరుపై పలు ప్రశ్నలు లేవనెత్తారు.

తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే బతుకమ్మ, ఒగ్గుకథ, చిరుతల రామాయణం వంటి సంప్రదాయ కళారూపాలకు ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉండగా, రికార్డింగ్ డ్యాన్సులు నిర్వహించడం ఏమిటని శ్రీపతి బాపు ప్రశ్నించారు. స్టేజీపై 'బావలు సయ్యా.. మరదలు సయ్యా..' అంటూ నృత్యాలు చేయించడం ద్వారా యువతకు ఎలాంటి సందేశం ఇస్తున్నారని నిలదీశారు. పండుగల ద్వారా భావితరాలకు సంస్కృతి, సంప్రదాయాలను పరిచయం చేయాల్సిన బాధ్యత నిర్వాహకులపై ఉందన్నారు.

మహాదేవపూర్‌లో జమ్మి చెట్టుకు పూజలు నిర్వహించిన అనంతరం రావణ వధ కార్యక్రమం చేపట్టడం ఆనవాయితీగా వస్తోందని తెలిపారు. అయితే ఈసారి మంత్రి సోదరుడి రాక కోసం ఎదురుచూస్తూ రాత్రి 9 గంటల వరకు రావణ వధ కార్యక్రమాన్ని ఆలస్యం చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. గ్రామ సంప్రదాయాలకు, ప్రజల మనోభావాలకు ప్రాధాన్యం ఇవ్వకుండా కార్యక్రమాలు నిర్వహించడం సరికాదన్నారు.

దసరా ఉత్సవాల నిర్వహణకు సంబంధించి వసూళ్లు జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయని శ్రీపతి బాపు పేర్కొన్నారు. రెండు ఇసుక క్వారీల వద్ద లారీల్లో ఇసుక లెవలింగ్ పనులు చేసే కూలీల పనులను నిలిపివేసి, వారి ఉపాధికి ఆటంకం కలిగించినట్లు ఆరోపించారు. చిన్న కిరాణా దుకాణాల నుంచి బెల్టు షాపుల వరకు ఒక్కో దుకాణం నుంచి రూ.2 వేల నుంచి రూ.2,500 వరకు వసూలు చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయని తెలిపారు.

దసరా ఉత్సవాల కోసం మొత్తం రూ.12 లక్షల నుంచి రూ.13 లక్షల వరకు వసూలు చేసినట్లు ఆరోపణలు వస్తున్నాయని పేర్కొన్నారు. అందులో భాగంగానే ఇసుక లెవలింగ్ కూలీల పనులు నిలిపివేసి సుమారు రూ.3.50 లక్షలు వసూలు చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయని తెలిపారు. ఉత్సవాల కోసం ఎంత మొత్తం సేకరించారు, ఎంత ఖర్చు చేశారు అనే వివరాలను ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు.

గతంలో గ్రామ పెద్దలు, మేధావులు, వివిధ కులాల ప్రతినిధుల సలహాలు, సూచనలు తీసుకొని దసరా ఉత్సవాలను నిర్వహించేవారని శ్రీపతి బాపు గుర్తుచేశారు. అందరి భాగస్వామ్యంతో పండుగను సంప్రదాయబద్ధంగా జరిపేవారని తెలిపారు. ప్రస్తుత ఉత్సవాల్లో సంప్రదాయ కళలకు తగిన ప్రాధాన్యం ఇవ్వలేదని విమర్శించారు. భవిష్యత్తులో స్థానిక కళాకారులను ప్రోత్సహిస్తూ, గ్రామ ప్రజలందరినీ భాగస్వాములను చేసి వేడుకలు నిర్వహించాలని సూచించారు.

కాంగ్రెస్ పార్టీ, ఉత్సవ కమిటీ స్పందించి వసూళ్ల ఆరోపణలపై స్పష్టత ఇవ్వాలని, ఆదాయ, వ్యయాల వివరాలను బహిర్గతం చేయాలని శ్రీపతి బాపు డిమాండ్ చేశారు. ఉత్సవాల నిర్వహణ తీరుపై గ్రామ ప్రజలకు క్షమాపణ చెప్పాలని కోరారు. ప్రజల సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ నిరంతరం ప్రశ్నిస్తుందని తెలిపారు.

ఈ సమావేశంలో బొమ్మాపూర్ మాజీ సర్పంచ్ ఒడేటి రవీందర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ వెన్నంపల్లి మహేష్, ఎడపల్లి మాజీ ఉపసర్పంచ్ చేకూర్తి శ్రీనివాస్, మాజీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మెరుగు శేఖర్, బీసీ సెల్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు చాగర్ల రాజు, సీనియర్ నాయకులు లింగాల రామయ్య, దాసరి సమ్మయ్య, ఎస్సీ సెల్ మాజీ మండల ప్రధాన కార్యదర్శి చిలుక రమేష్, గోమాస రాజబాబు, ఆయిల్ల సమ్మయ్య, చింతకుంట్ల సతీష్, దుర్గం పోచం, ఇస్తియాక్, లింగాల కోటయ్య తదితరులు పాల్గొన్నారు.



# అమ్మవారి ఆశీస్సులు ప్రజలపై ఉండాలి

## చైర్ పర్సన్ గోడిసెల సంధ్యారాణి

రామకృష్ణాపూర్,అక్టోబర్ 21 (విజన్ ఆంధ్ర) : అమ్మవారి ఆశీస్సులు క్యాతన్ పల్లి మున్సిపాలిటీ ప్రజలపై ఉండాలని చైర్ పర్సన్ గోడిసెల సంధ్యారాణి ఆకాంక్షించారు. బుధవారం స్థానిక రామాలయంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి అమ్మవారి ఉద్వాసన పూజ కార్యక్రమంలో చైర్ పర్సన్ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజా రమేష్,వార్డు కౌన్సిలర్ సాంబయ్య, మల్లయ్య, పూజారి అంబ ప్రసాద్,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధిలో మరో ముందడుగు !

## సుల్తాన్‌పూర్ 7వ వార్డులో నూతన వాటర్ ట్యాంక్ ప్రారంభం

చౌటకూర్, అక్టోబర్ 21 (విజన్ ఆంధ్ర): చౌటకూర్ మండల పరిధిలోని సుల్తాన్‌పూర్ గ్రామపంచాయతీ 7వ వార్డులో దసరా పండుగ శుభసందర్భంగా నూతన వాటర్ ట్యాంక్‌ను ప్రారంభించారు. గ్రామ ప్రజలకు తాగునీటి సౌకర్యాన్ని మరింత మెరుగుపరచాలనే లక్ష్యంతో ఈ వాటర్ ట్యాంక్‌ను ఏర్పాటు చేశారు. గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి, వారికి మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడంలో భాగంగా చేపట్టిన ఈ కార్యక్రమం ప్రాధాన్యత సంతరించుకుంది. నూతన వాటర్ ట్యాంక్ అందుబాటులోకి రావడంతో 7వ వార్డు ప్రజలకు తాగునీటి సౌకర్యం మెరుగుపడనుంది. దీంతో స్థానిక ప్రజలకు ప్రయోజనం చేకూరనుంది. గ్రామ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు కృషి చేయడం అభినందనీయమని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ కార్యక్రమంలో



గ్రామ సర్పంచ్ గీతారాణి రమేష్, ఉపసర్పంచ్ మహేష్ యాదవ్, సంబంధిత వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దసరా పండుగ వేడుకలు



దండేపల్లి అక్టోబర్ 21(విజన్ ఆంధ్ర) దండేపల్లి మండల వ్యాప్తంగా మంగళవారం దసరా పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు గ్రామస్థులు దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి, బాజా భజంత్రాలతో జమ్మి చెట్టు వద్దకు ఊరేగింపుగా వెళ్ళి చెట్టువద్ద ప్రత్యేక పూజలు చేశారు, అనంతరం సెమీ పత్రాన్ని ఒకరికొకరు అందించుకొని అలయా భలయా చేసుకున్నారు,మామిడిపల్లి నిర్వహించిన జాంబీ కార్యక్రమ నిర్వహణకు గ్రామ సర్పంచ్ ఎల్లవు వైష్ణవి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు,

# దుర్గా మాతకు ప్రత్యేక పూజలు

దండేపల్లి 21అక్టోబర్(విజన్ ఆంధ్ర) దండేపల్లి మండలంలోని తాళ్లపేట గ్రామంలో నెలకొల్పిన దుర్గామాత" నవరాత్రులను పురస్కరించుకొని బుధవారం గ్రామ మాజీ ఎంపీటీసీ కంది హేమలత సతీశ్, దుర్గా మాతకు ప్రత్యేకపూజలు అభిషేకం చేసి, నిమజ్జన పూజ కార్యక్రమంలో కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. తాళ్లపేట్ గ్రామ ప్రజలు సుఖ శాంతులతో,ఆయురారోగ్యలతో,సంతోషముగా ఉండి, గ్రామం పాడి పంటలతో పరిడవిల్లాలని,అవారి దయ దాక్షిణ్యాలు గ్రామస్తులందరి పై ఉండాలని అమ్మ వారిని కోరారు,



# పోలీసు అమరుల త్యాగాలు వెలకట్టలేనివి

- **సంస్మరణ దినోత్సవంలో కలెక్టర్, సీ.పీ**
- **అమరుల కుటుంబాలకు అండగా నిలుస్తాం**
- **కారుణ్య నియామకాల ప్రక్రియ వేగవంతానికి కృషి**
- **విధి నిర్వహణలో అసువులు బాసిన అమరులకు ఘన నివాళులు**

నిజామాబాద్, అక్టోబర్ 21 :( విజన్ ఆంధ్ర) శాంతి భద్రతల పరిరక్షణ కోసం అహరహం శ్రమిస్తూ అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని, సమాజం ఎల్లవేళలా వారికి రుణపడి ఉంటుందని కలెక్టర్ ఇలా త్రిపాఠి, పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య అన్నారు. విధి నిర్వహణలో భాగంగా సంఘ విద్రోహ శక్తులతో పోరాడుతూ, అమరులైన పోలీసులను స్మరించుకోవడం, వారి కుటుంబాల త్యాగాలను గుర్తించడం ప్రతి ఒక్కరి కనీస బాధ్యత అని గుర్తు చేశారు. పోలీసు అమరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పోలీస్ కమిషనర్ సాయి చైతన్యతో కలిసి పోలీసు అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్చాలు సమర్పించి నివాళులర్పించారు. రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, శాంతి భద్రతల పరిరక్షణ విధుల్లో పోలీసులు అనునిత్యం నిమగ్నం అయి ఉంటారని అన్నారు. ఈ క్రమంలో ఎదురయ్యే అనేక సవాళ్లను తమ ప్రాణాలను పణంగా పెట్టి ధైర్యంగా ఎదుర్కొంటారని అన్నారు. ఈ నేపథ్యంలోనే గత సంవత్సరం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో అసాంఘిక శక్తుల చేతిలో



ప్రమోద్ కుమార్ అనే సీసీఎస్ కానిస్టేబుల్ వీర మరణం పొందారని ఆవేదన వ్యక్తం చేశారు. ముంబైలో తీవ్రవాదులు దాడి చేసిన సమయంలో వారిని ఎదుర్కొనేందుకు కానిస్టేబుల్ తుకారాం చూపిన ధైర్య సాహసాలు అనన్య సామాన్యమని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. పోలీసులు కేవలం శాంతి భద్రతల పరిరక్షణకే పరిమితం కాకుండా తప్పిపోయిన చిన్నారుల ఆచూకీ కనుగొని వారిని తల్లిదండ్రుల చెంతకు చేర్చడం, మహిళకు భద్రత కల్పించడం, అన్ని వర్గాల వారికి భరోసాగా నిలవడం వంటి విధులను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని కొనియాడారు. పోలీసు అమరుల కుటుంబాలకు ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఇందులో భాగంగానే కారుణ్య నియామకాల ప్రక్రియను వేగవంతం చేస్తామని అన్నారు.

పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య మాట్లాడుతూ, ఈ ఏడాది దేశవ్యాప్తంగా 154 మంది పోలీసులు అమరులయ్యారని అన్నారు. నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలో 1986 నుండి ఇప్పటివరకు 21 మంది పోలీసులు అసాంఘిక శక్తులతో పోరాడుతూ అసువులు బాశారని ఆవేదన వ్యక్తం చేశారు. శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా తమ కర్తవ్య నిర్వహణలో ఎల్లవేళలా పోలీసులు ముందంజలో నిలుస్తున్నారని అన్నారు. అమరుల కుటుంబాలకు పోలీసు శాఖ ఎల్లవేళలా చేదోడువాదోడుగా ఉంటుందని భరోసా కల్పించారు. ఇప్పటికే 11 మందికి ఇంటి స్థలాలు కేటాయించడం జరిగిందని, మిగతా పది కుటుంబాలకు వారు కోరిన మేరకు కామారెడ్డి, మాక్లూర్, హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో స్థలాలు కేటాయించేలా రెవెన్యూ అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నామని తెలిపారు. అమరులైన పోలీసుల ప్రతి కుటుంబానికి స్థలం లభించే వరకు పట్టుదలతో పర్యవేక్షిస్తామని అన్నారు. అమరుల కుటుంబాలు తమ సాధకబాధకాలు తెలియజేసేందుకు వరుసలో వేచి ఉండాల్సిన అవసరం లేకుండా కమిషనరేట్ కార్యాలయంలో ప్రత్యేకంగా ఒక అధికారిని నియమిస్తామని తెలిపారు. అంతేకాకుండా స్టేషన్ హౌజ్ ఆఫీసర్లు అమరుల కుటుంబాలను స్వయంగా కలిసి వారి అవసరాలను గుర్తిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో విధి నిర్వహణలో అమరులైన పోలీసుల కుటుంబీకులకు జ్ఞాపికలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ శుభం నగ్రాలే, ఏ.సి.పి (ఎ.ఆర్) కృష్ణ, నిజామాబాద్ , ఆర్మూర్ , బోధన్ , సిసిఎస్ , ట్రాఫిక్, సి.టి.సి ఏసీపీలు , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ , సీఐలు, ఎస్.ఐలు , పోలీసు సిబ్బంది , అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయంలో చేరికల సందడి....

**- కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానంచిన కంది శ్రీనివాస రెడ్డి దంపతులు**

ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 21 (విజన్ ఆంధ్ర)ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంఛార్జి కంది శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయం చేరికలతో సందడిగా మారింది. బుధవారం మాజీ యంపీపీ బండి సుదర్శన్ ,బాది శ్రీనన్న ,సర్పంచ్ వినోద్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో బాది గ్రామ పంచాయతీ పరిధిలోని మల్కగూడ గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారందరికి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు కంది శ్రీనివాస రెడ్డి దంపతులు . రోజురోజుకు చేరికలతో పార్టీ బలోపేతమవుతుందని తనను నమ్ముకుని పార్టీలోకి వచ్చిన వారికి ఎల్లవేళలా తాను అండగా ఉంటానని కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. వచ్చే ఎన్నికలేవైనా అంతా కలిసి పార్టీ గెలుపు కోసం పని చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పద్మనగర్ మహిళల ఆత్మీయ అభినందనలు!

**- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌కు జన్మదిన శుభాకాంక్షలు**

**-ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్ష**

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 21 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ శాసనసభాపక్ష విప్ కేపీ వివేకానంద్ జన్మదినాన్ని పురస్కరించుకొని పద్మనగర్ ఫేజ్-2 రింగ్‌రోడ్డులోని 20, 21వ రోడ్లకు చెందిన మహిళలు ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మహిళలంతా ఒకచోట చేరి ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలియజేస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని, ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధిస్తూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని మహిళలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సూర్యప్రభతో పాటు భాగ్యలక్ష్మి, భవాని స్వరూప, వేణి తదితర మహిళలు పాల్గొని ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



# మన్నె కులం రాష్ట్ర కమిటీ సమావేశం

## - ఎంబీబీఎస్ సీటు సాధించిన మాసుల సహస్రకు ఘన సన్మానం




భిక్కనూర్, అక్టోబర్ 21 ( విజన్ ఆంధ్ర ): భిక్కనూర్ మండలం బస్వాపూర్ గ్రామంలోని హోటల్ 44లో మన్నె కులం రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించారు. బస్వాపూర్ గ్రామానికి చెందిన మాసుల బాలరాజు, వినోద దంపతుల కుమార్తె మాసుల సహస్ర ఇటీవల నీట్ పరీక్షలో అర్హత సాధించి ఎంబీబీఎస్ సీటు పొందిన సందర్భంగా ఈ సమావేశం నిర్వహించారు.

సహస్ర కులానికి సంబంధించి ఎస్సీ వర్గంలో మన్నె కులానికి చెందిన వారు కాదంటూ కొందరు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో ఆమె మన్నె కులానికి చెందిన వారేనని స్పష్టం చేసేందుకు రాష్ట్ర కమిటీ నాయకులు సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సహస్రను రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి అభినందించారు.

ఈ కార్యక్రమంలో మన్నె కులం రాష్ట్ర అధ్యక్షుడు మన్నె సుధాకర్, రాష్ట్ర కార్యదర్శి శివోళ్ల బాబు, ఉపాధ్యక్షులు క్యాత బాలయ్య, డి. నాగభూషణం, మెదక్ జిల్లా అధ్యక్షుడు మెట్టు సురేష్, సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు అంకమొళ్ల వెంకటి, రాష్ట్ర నాయకులు రవి, పాపయ్య, అశోక్, యాదగిరి, సాయిబాబు, అరుణ్, రాజారాం తదితరులు పాల్గొన్నారు. బస్వాపూర్ గ్రామానికి చెందిన ఎల్లం, భిక్షపతి, స్వప్నకృష్ణతో పాటు సహస్ర తల్లిదండ్రులు బాలరాజు, వినోద హాజరయ్యారు. బస్వాపూర్ గ్రామ మన్నె కులం అధ్యక్షుడు మాసుల భిక్షపతి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

# సీయంఆర్ ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన కంది శ్రీనివాస రెడ్డి




ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 21 (విజన్ ఆంధ్ర)పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. పేదల వైద్యఖర్చుల నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధినుండి వచ్చిన చెక్కులను ఆయన బుధవారం తన క్యాంపు కార్యాలయంలో లబ్దిదారులకు అందించారు. మొత్తం 13లక్షల 60వేల రూపాయల విలువ గల 26 చెక్కులు పంపిణీ చేసారు. సీయంఆర్ ఎఫ్ సహాయం కోసం తన క్యాంపు కార్యాలయం లో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసామని ఆసుపత్రుల్లో డబ్బుల పెట్టి వైద్యం చేయించుకున్నవారికి ముఖ్య మంత్రి సహాయ నిధినుండి ఆర్థిక సాయంకోసం దరఖాస్తు పెట్టుకోవచ్చున్నారు. ఇంకా 23లక్షల 50వేల విలువ గల చెక్కులు పెండింగ్ లో ఉన్నాయని త్వరలో పంపిణీ చేస్తామన్నారు. ఇప్పటివరకు తన క్యాంపు కార్యాలయం ద్వారా 4కోట్ల 18లక్షల రూపాయల విలువ గల చెక్కులు పంపిణీ చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ గిమ్మ సంతోష్ రావు, కౌన్సిలర్లు స్వాతి మంగేష్, అన్నపూర్ణ,మహబూబ్ ,పర్వేజ్ , నాయకులు బండారి సతీష్ , బూర్ల శంకరయ్య, సుధాకర్ గౌడ్, శాంతన్ రావు, గుడిపల్లి నగేష్ ,కొండ గంగాధర్ , మునిగెల విఠల్ ,ఎల్టి భోజారెడ్డి ,సాహిద్ అలీ, రాజారెడ్డి ,భూపల్లి శ్రీధర్, వెంకటి యాదవ్,అల్చెట్టి నాగన్న,అచ్యుత్ , రాంరెడ్డి, సంటెన్న,అతిక్ , సోనియా మంథని, జుబేదా, జమునాబాయి, రూపారోజ్లిన్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా దసర పండుగ వేడుకలు

ముధోల్:21అక్టోబర్:విజన్ ఆంధ్ర: మండల కేంద్రమైన ముధోల్ తో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో బుధవా రం ప్రజలు దసర పండుగ వేడుకలను ఘనంగా జరు పుకున్నారు. రెవెన్యూ శాఖ అధికారులు, వీడీసీ, గ్రామస్తుల ఆధ్వర్యంలో సాంప్రదాయబద్ధంగా భాజా భజంత్రీలతో ఊరేగింపుగా వెళ్లి శమీ వృక్షానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరినొకరు ఆలింగనం చేసుకొని జమ్మి పంచుకొని పండుగ శుభా కాంక్షలు తెలుపుకున్నారు. దసరా పండుగ వేడుకల్లో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ముందస్తుగా ఈవో అన్వర్ ఆలీ ఆధ్వర్యంలో విద్యుత్, దీపాలు, తదితర ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో వీడీసీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# చిన్నారుల చదువుకు చేయూత.. సేవా కార్యక్రమంలో యునైటెడ్ హెల్పింగ్ హ్యాండ్స్ 369!

➡ దేవి నవరాత్రుల సందర్భంగా బియ్యం, పుస్తకాలు, స్టేషనరీ పంపిణీ

➡ చిన్నారుల జీవితాల్లో ఆశలు నింపడమే లక్ష్యం: నిర్వాహకులు



కుత్బుల్లాపూర్, అక్టోబర్ 21 (విజన్ ఆంధ్ర): దేవి నవరాత్రుల ఉత్సవాలను పురస్కరించుకుని యునైటెడ్ హెల్పింగ్ హ్యాండ్స్ 369 ఆధ్వర్యంలో చిన్నారులకు బియ్యం, పుస్తకాలు, స్టేషనరీ సామగ్రి పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. సంస్థ వ్యవస్థాపకుడు ఎస్.ఎల్. రాజేష్, డైరెక్టర్ సునీత నేతృత్వంలో చేపట్టిన ఈ కార్యక్రమం సేవాభావానికి, సామాజిక బాధ్యతకు నిదర్శనంగా నిలిచింది.

ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. చిన్నారులకు, పలు పాఠశాలలకు, స్థానిక ప్రజలకు బియ్యం, పుస్తకాలు, స్టేషనరీ సామగ్రి అందించడం సంతోషంగా ఉందన్నారు. అవసరంలో ఉన్నవారికి మన వంతుగా చేసే ప్రతి చిన్న సహాయం.. ఒక చిన్నారి భవిష్యత్తుకు పెద్ద ఆశగా మారుతుందని పేర్కొన్నారు. విద్యార్థులకు చదువుకు అవసరమైన సామగ్రిని అందించడం ద్వారా వారి విద్యాభ్యాసానికి ప్రోత్సాహం లభిస్తుందని తెలిపారు.

ఈ సేవా కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన యునైటెడ్ హెల్పింగ్ హ్యాండ్స్ 369 సభ్యులను నిర్వాహకులు అభినందించారు. పండుగల వేళ సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి తోడ్పాటు అందించడం ఆనందంగా ఉందని, భవిష్యత్తులోనూ ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

# కేసీఆర్ ఆశీస్సులు తీసుకున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్!

- ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో బీఆర్ఎస్ నేతల మర్యాదపూర్వక భేటీ

-- కేసీఆర్‌కు దసరా శుభాకాంక్షలు.. ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 21 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఎల్పీ విప్ కేపీ వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, సుభాష్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు పోలె శ్రీకాంత్ ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు (కేసీఆర్)ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేసీఆర్‌కు దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ జన్మదినాన్ని పురస్కరించుకుని కేసీఆర్ ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, సుభాష్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు పోలె శ్రీకాంత్ ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. దసరా పండుగ వేళ జరిగిన ఈ భేటీలో నేతలు పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ ఆత్మీయంగా పలకరించుకున్నారు.

# కన్నుల పండువగా దుర్గామాత నిమజ్జన శోభాయాత్ర

ముధోల్, అక్టోబర్ 21 (విజన్ ఆంధ్ర): దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ముధోల్ మండల కేంద్రంతో పాటు విట్టోలి, అష్ట, బోరిగాం, చించాల, ముద్గల్ తదితర గ్రామాల్లో వివిధ సంఘాల ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన దుర్గామాత విగ్రహాల నిమజ్జన శోభాయాత్ర బుధవారం కన్నుల పండువగా సాగింది. నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక ఉద్వాసన పూజలు నిర్వహించిన అనంతరం, ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్లపై దుర్గామాత విగ్రహాలను ఊరేగింపుగా తీసుకెళ్లారు. డీజే శబ్దాల నడుమ యువకులు, చిన్నారులు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ శోభాయాత్రలో పాల్గొన్నారు. భక్తులజయజయధ్వానాలు, ఆధ్యాత్మిక సందడితో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. అనంతరం ఆయా గ్రామాల్లోని చెరువుల్లో దుర్గామాత విగ్రహాలను నిమజ్జనం చేశారు.

నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా జరిగేలా పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. సీఐ రవీందర్ నాయక్ ఆధ్వర్యంలో ఎస్ఐ బిట్ల పెర్సిస్‌తో పాటు పోలీసు సిబ్బంది ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా భద్రతా చర్యలు చేపట్టారు.



# రక్తదానం.. ఆపదలో ఉన్నవారికి ప్రాణదానం!

- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం

-తలసేమియా బాధితుల కోసం సుమారు 100 మంది స్వచ్ఛందంగా రక్తదానం

- రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేసి అభినందించిన ఎమ్మెల్యే



కుత్బుల్లాపూర్, అక్టోబర్ 21 (విజన్ ఆంధ్ర): ఆపదలో ఉన్నవారికి రక్తదానం ద్వారా ప్రాణదానం చేయవచ్చు.. తలసేమియా బాధితులకు అండగా నిలవడం సామాజిక బాధ్యత అని బీఆర్ఎస్ శాసనసభాపక్ష విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. తన జన్మదినాన్ని పురస్కరించుకొని పేట్ బషీరాబాద్‌లోని తన క్యాంపు కార్యాలయంలో తలసేమియా బాధితుల సహాయార్థం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 100 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేసి మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. తలసేమియా సికిల్ సెల్ సొసైటీ సౌజన్యంతో సుభాష్‌నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు డాక్టర్ హుస్సేన్, గుబ్బల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. శిబిరంలో రక్తదానం చేసిన వారిని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అభినందించి, ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తన జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులకు, తలసేమియా సొసైటీ సభ్యులకు, రక్తదానం చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. రక్తదానం ఎంతో విలువైనదని, అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారితోపాటు తరచూ రక్తం అవసరమయ్యే తలసేమియా బాధితులకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఆరోగ్య పరిస్థితులు అనుకూలించిన వారు వైద్యుల సూచనల మేరకు స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వంశీ, డాక్టర్ శ్రీనివాస్, వైద్య బృందం సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌కు జన్మదిన శుభాకాంక్షలు

**- క్యాంపు కార్యాలయంలో వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వీరారెడ్డి, నరేందర్ రెడ్డి**



కుత్బుల్లాపూర్, అక్టోబర్ 21 (విజన్ ఆంధ్ర): పేట్ బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కేపీ వివేకానంద్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో జీడిమెట్ల 132వ డివిజన్ (286, 287) బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వీరారెడ్డి, నరేందర్ రెడ్డి పాల్గొని ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవిస్తూ ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

# యాసిడ్ తాగి యువకుడు మృతి

నర్సాపూర్, అక్టోబర్ 21:(విజన్ ఆంధ్ర ప్రతినిధి ) : మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన ఉప్పలపు సాయికిరణ్ (26) దసరా పండుగ సందర్భంగా జమ్మి కార్యక్రమానికి వెళ్లి తిరిగి వచ్చిన సమయంలో తలకు గాయంతో ఇంటికి చేరుకున్నాడు. గ్రామంలోని కల్లు దుకాణం వద్ద బోయిన మహేష్‌తో జరిగిన గొడవలో తన తలకు గాయమైందని కుటుంబ సభ్యులకు తెలిపాడు. దీంతో కుటుంబ సభ్యులు అతడిని నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా, వైద్యులు చికిత్స చేసి నాలుగు కుట్లు వేశారు. సాయికిరణ్ గొడవ విషయమై గ్రామ పెద్దలతో మాట్లాడేందుకు వెళ్లగా, వారు మరుసటి రోజు మాట్లాడుకుందామని చెప్పినట్లు కుటుంబ సభ్యులకు తెలిపాడు. గ్రామ పెద్దలు మాట్లాడానికి రాలేనందున, మనస్తాపం చెంది, అనంతరం ఈ రోజు ఉదయం సుమారు 11:30 గంటల సమయంలో బాత్రూంలో యాసిడ్ తాగినట్లు తన తల్లికి చెప్పాడు. వెంటనే కుటుంబ సభ్యులు గ్రామంలోని ఆర్ఎంపీ వైద్యుడుని పిలిపించగా, వైద్యుడు వచ్చే సమయానికి సాయికిరణ్ మధ్యాహ్నం సుమారు మృతి చెందాడు.

ఈ ఘటనపై మృతుడి తల్లి ఉప్పలపు బాలమణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నర్సాపూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, దర్యాప్తు జరుపుతున్నారు.

# సుల్తాన్‌పూర్‌లో ఘనంగా వాలీబాల్ టోర్నమెంట్

**- అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో క్రీడా పోటీలు..**

**- ప్రథమ బహుమతి ఊపరిగూడెం శివాజీ యూత్ జట్టుకు**

చౌటకూర్, అక్టోబర్ 21 (విజన్ ఆంధ్ర): సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండల పరిధిలోని సుల్తాన్‌పూర్ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్‌ను ఘనంగా నిర్వహించారు. శ్రీ చంటి గీతారాణి రమేష్ నేతృత్వంలో నిర్వహించిన ఈ క్రీడా పోటీల్లో వివిధ గ్రామాలకు చెందిన యువకులు, క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ టోర్నమెంట్‌లో ఊపరిగూడెం గ్రామానికి చెందిన శివాజీ యూత్ జట్టు ప్రథమ బహుమతిని గెలుచుకుంది. సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన జూనియర్ అఖిల్ జట్టు ద్వితీయ బహుమతిని కైవసం చేసుకుంది. విజేత జట్లకు నగదు బహుమతులను అందజేశారు. ప్రథమ బహుమతిగా ప్రకటించిన రూ. 8,000 నగదును గ్రామ ఉపసర్పంచ్ మహేష్ యాదవ్ స్పాన్సర్ చేయగా, ద్వితీయ బహుమతిగా ప్రకటించిన రూ. 4,000 నగదును పట్లోళ్ల చెన్నం రెడ్డి స్పాన్సర్ చేశారు. విజేత జట్లను నిర్వాహకులు అభినందించారు. గ్రామీణ ప్రాంతాల్లో యువత క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించడంతో పాటు, క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను



వెలికితీయడానికి ఇటువంటి టోర్నమెంట్లు ఎంతగానో దోహదపడతాయని నిర్వాహకులు పేర్కొన్నారు. యువత క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, యువకులు, క్రీడాకారులు, గ్రామస్థులు పాల్గొని టోర్నమెంట్‌ను విజయవంతం చేశారు.

# చౌటకూర్‌లో ఘనంగా భవానీ మాత విగ్రహ నిమజ్జనం

**- భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు.. భజనలు, జై భవానీ నినాదాలతో సాగిన నిమజ్జన ఊరేగింపు**

**- గ్రామ సర్పంచ్ పార్కల రామ్‌రెడ్డి మాట్లాడుతూ**



చౌటకూర్, అక్టోబర్ 21 (విజన్ ఆంధ్ర): సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన భవానీ మాత విగ్రహ నిమజ్జన కార్యక్రమం బుధవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులు భవానీ మాతకు భక్తిపూర్వకంగా వీడ్కోలు పలికారు. భజనలు, జై భవానీ నినాదాలు, భక్తుల జయజయధ్వానాల మధ్య నిమజ్జన ఊరేగింపు ఉత్సాహంగా సాగింది. నిమజ్జన కార్యక్రమాన్ని పురస్కరించుకుని అమ్మవారి విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించారు. విద్యుత్ దీపాల కాంతులతో పరిసర ప్రాంతాలు శోభాయమానంగా మారాయి. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. భక్తుల నినాదాలతో చౌటకూర్ మండల కేంద్రంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తి గీతాలు, భజనలతో నిమజ్జన ఊరేగింపు ఆద్యంతం భక్తిమయంగా కొనసాగింది.

ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పార్కల రామ్‌రెడ్డి మాట్లాడుతూ, భవానీ మాత ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. గ్రామంలో ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించే ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామంలో ఐక్యతను, సోదరభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ రామ గౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు వర్కల రమేష్, వార్డు సభ్యులు పేట గంగారాం, అభిలాష్, బాలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లికార్జున గౌడ్, పంతులు శీను తదితరులతో పాటు మహిళలు, యువకులు, గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.